గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి కావాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 8: పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌పై సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో చేపట్టిన ఏడు తహసీల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, రా బోయే 2026 జనవరి 1 నూతన తహసీల్దార్ కార్యాలయాల ప్రారంభోత్సవం కావాలన్నారు. మంథనిలో రూ.4.5 కోట్ల తో చేపట్టిన సమీకృత కార్యాలయాల సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలన్నారు. గ్రామీణ పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుం టూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఆర్‌డీవో కాలిందిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌పై సమీక్ష

కోల్‌సిటీ, ఏప్రిల్ 8: నగరంలో ఎక్కడా చీక టి ప్రదేశం కనిపించవద్దని, అభివృద్ధి పనులు పూర్తి కావడానికి ఇంకెంత సమయం తీసుకుంటారనీ, వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈమేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ జే.అరుణ శ్రీతో కలిసి మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రాకుడా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేషన్‌లో ఎక్కడ కూడా చీకటి ప్రాంతం ఉండకుండా చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాల్లో రాత్రివేళల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త చెదారం ప్లాస్టిక్ ఉండకుండా రెగ్యులర్‌గా శుభ్రం చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద 25 శాతం ఫీజు రాయితీ గడువు ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించిదనీ, దీన్ని ప్రజలు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలనీ, ఎల్ఆర్ఎస్ కింద ఆమోదం పొందిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ 30లోపు రుసుం చెల్లించి 25 శాతం రాయితీ పొందేలా చూడాలన్నారు. సమావేశంలో మున్సిపల్ ఈఈ రామన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చర్యలు చేపట్టాలి

రామగిరి, ఏప్రిల్ 8 : వాట్సాప్ గ్రూప్ లో మాజీ సీఎం కేసీఆర్‌ను కించపర్చుస్తూ రూపోందించిన వీడియో ప్రచారం చేసిన లోంకకేసారం జీపీ సఫాయి కార్మికుడు తిరుపతిపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని మంగళవారం కల్వచర్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాపతి శేఖర్ సీనియర్ నాయకులు బోంకూరి పోచం, యాదగిరి ఓదేలు ఎంపీవో ఉమేశ్‌కు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తిరుపతికి దళిత బంధు స్కీం ద్వారా ట్రాక్టర్ కూడా మంజూరు కాగా, తీసుకున్నాడని సదర్ వ్యక్తి లోంకకేసారం గ్రామంలో ఎండీ.మంజూర్ సైన్యం అనే వాట్సాప్ గ్రూప్‌లో ఉదయం 9 గంటల సమయంలో తమ అధినేత కేసీఆర్‌పై దుస్పాచారం గల వీడియోను ప్రచారం చేసినట్లు ఎంపీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ఏప్రిల్ 8: జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులాహ్వానిస్తున్నామని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం క్రింద వివిధ ఆసుపత్రుల్లో పని చేయుటకు గైనకాలజిస్ట్(1), అనస్థటిస్ట్ (1), సైక్రియాటిస్ట్ (1), స్టాఫ్ నర్స్ (14)లను కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతి పై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారమ్, విద్యార్హత, ఇతర వివరాలు జిల్లా వెబ్‌సైట్ www. peddapalli. telangana. gov.in నందు ప్రదర్శించామని, ఆ వెబ్ సైట్‌ను సందర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి ఆ ప్రకటనలో తెలిపారు.

పీఎం సూర్యఘర్‌పై అవగాహన కల్పించాలి

జిల్లాలోని ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. మంగళవారం సోలార్ విద్యుత్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటిపై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. ఇంటి పై 2కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300యూనిట్ల వరకు ప్రతీ నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని పేర్కొన్నారు.

బీమా చెక్కు అందజేత

కోల్‌సిటీ, ఏప్రిల్ 8: ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, సురక్ష బీమా యోజన పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబంకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్బీఐ లైఫ్ బీమా సంస్థ జారీ చేసిన రూ.2లక్షల చెక్కును నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి, పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కమాండెంట్‌కు సన్మానం

గోదావరిఖని, ఏప్రిల్ 8: పదోన్నతిపై వెళ్తున్న సీఐఎస్ఎఫ్ కమాండెంట్ యోగేశ్ పర్మర్‌ను మంగళవారం ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్ శాలువలతో సన్మానించారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో కమాడెంట్ అనుభవాలను జీఎం కొనియాడారు. ఇక్కడ ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, అధికారులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్‌రావు, కిరణ్‌బాబు, రమేశ్, ఆంజనేయప్రసాద్, అనిల్ గబాలే, కుమారస్వామి, ధనలక్ష్మీబాయి, మోహన్ రావు, రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, సాంబశివ రావు, బీమా, వరప్రసాద్, తదితరులు ఉన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవ కమిటీల ఎన్నిక

ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యులు

ధర్మారం,ఏప్రిల్8: డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవ కమిటీలను ఎన్నికల అధికారులు బొల్లి స్వామి, దేవి జనార్దన్, దేవి రాజలింగయ్య,సుంచు మల్లేశం మంగళవారం ప్రకటించారు. అంబేద్కర్ జయం తి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దేవి కిశోర్, గౌరవాధ్యక్షుడిగా కాడె సూర్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి రాజేశం, జాడి రాజయ్య, ఉపాధ్యక్షులుగా ఎండీ అశ్య,రాగుల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కరేటి వేణు,కోశాధికారులుగా దేవి వంశీకృష్ణ,గాజుల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శిగా బెక్కెం సంతోష్, సంయుక్త కార్యదర్శిగా కనకర్తి ప్రసాద్,కార్యదర్శిగా శనిగరపు ప్రసాద్ ఎన్నికయ్యారు.

పూలే జయంతి ఉత్సవ కమిటీ

జ్యోతిరావ్‌పూలే జయంతి ఉత్సవ కమిటి చైర్మన్‌గా అమరపల్లి మల్లేశం,గౌరవాధ్యక్షులుగా మేడవేని శ్రీనివాస్,పిట్టల స్వరూప,ముఖ్య సలహాదారులుగా ఎండి బాబా,జంగ మహేందర్, బీ సతీశ్, ఉపాధ్యక్షులుగా రాము, మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కాంసాని ఎల్లయ్య, కోశాధికారిగా గుమ్మడి శివకృష్ణ,ప్రచార కార్యదర్శులుగా రాచమల్ల సత్యనారాయణ,ఎండీ రఫి ఎన్నికయ్యారు.

800మెగావాట్ల విద్యుత్ ప్లాంటుపై జెన్‌కో ఉద్యోగుల హర్షం

గోదావరిఖని, ఏప్రిల్ 8: రామగుండంలో కొత్తగా 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేస్తున్న కృషికి గాను రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసిన ఉద్యోగులు ఇటీవల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు డీపీఆర్ ఏర్పాటును హర్షం వ్యక్తం చేస్తు వారు ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎస్ఈతో పాటు సీనియర్ ఇంజినీర్లు, యూనియన్‌ల ప్రతినిధులు, ఉద్యోగులు ఉన్నారు.

పరిహారం ఇవ్వండి మహాప్రభో!

- పోతారం నిర్వాసితుల వేడుకోలు
- జాతీయ రహదారి నిర్మాణంలో
- భూముల త్యాగం
- అధికారుల చుట్టు తిరిగినా పట్టించుకోని వైనం

తమ పొలాల వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

ముత్తారం, ఏప్రిల్ 8: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం జరుగుతున్నది. లక్షల విలువ చేసే భూములు త్యాగం చేసిన వారి జీవితాల్లో అంధకారం అలుముకుంటున్నది. ఇందుకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన రైతుల దుస్థితే నిదర్శనంగా నిలుస్తున్నది. నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ నేషనల్ హైవేలో భాగంగా మంచిర్యాల-వరంగల్ జిల్లాల మధ్య మొదటి ప్యాకేజీ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ రహదారి మండలంలో శుక్రవారం పేట, లక్కారం, సర్వారం, మైదంబండ, పోతారం, కేశనపల్లి, ముత్తారం, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ గ్రామాల మీదుగా వెళ్తున్నది. ఇందుకు 704 మంది రైతుల నుంచి సుమారు 162 ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. ఇందులో 145 ఎకరాలకు సంబంధిం చి 60 శాతం డబ్బులు చెల్లించారు. అయితే సర్వే అధికారుల నిర్లక్ష్యంతో పోతారం గ్రామంలో తొమ్మిది మంది రైతులకు పరిహారం రాలేదు. 46 సర్వే నంబర్‌లో ఓడ్నాల శివకుమార్ 14 గుంటలు, 59 సర్వే నంబర్‌లో ఉప్పు మొగిళి 13 గుంటలు, ఉప్పు కుమార్ 8, బత్తుల దుర్గయ్య 5, ఉప్పు కొంరయ్య 3, ఉప్పు రవీందర్ 2, బత్తుల ప్రమీల 5, చెల్కల ఓదెలు 18, 54 సర్వే నంబర్‌లో ఉప్పు కుమార్ 6గుంటల భూమిని కోల్పోతున్నారు. తొలుత సర్వే చేసిన అధికారులు తమది ప్రభుత్వ భూమిగా గుర్తించడంతో రివార్డులో రావాల్సిన డబ్బులు కోల్పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ అధికారుల చుట్టు తిరిగితే రీసర్వే చేసి రైతుల భూమిగా పేర్కొన్నారని, కానీ ఇప్పటి వరకు పైసా కూడా రాలేదని వాపోతున్నారు. పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల అధికారులు రహదారికి హద్దురాళ్లు పాతేందుకు రాగా, రైతులు అడ్డుకొని నిరసన కూడా తెలియజేశారు. కాగా, దీనిపై తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డిని వివరణ కోరగా, పోతారం గ్రామానికి చెందిన కొందరి భూమి సర్వే నంబర్లు ఎంజాయ్‌మెంట్‌సర్వేలో లేకపోవడంతో పరిహారం ఇవ్వడం కుదరలేదని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.

14 గుంటలు కోల్పోతున్నా

జాతీయ రహదారిలో కింద సర్వే నంబర్ 46లో నేను 14 గుంట భూమిని కోల్పోతున్న. మొదట అధికారుల వచ్చి ప్రభుత్వ భూమి అని చెపిండ్రు. మా తాతల కాలం నాటి నుంచి ఇక్కడ వ్యవసాయం చేస్తూ బతుకుతున్నం. విషయాన్ని అధికారులకు చెబితే మళ్లీ సర్వే చేసిండ్రు. కానీ ఇంకా డబ్బులు పడలేదు. అధికారులు చొరవ తీసుకొని నష్టపరిహారం త్వరగా ఇప్పించాలి.

- ఓడ్నాల శివకుమార్, రైతు, పోతారం

అధికారుల తప్పిదమే

నేషనల్ హైవేలో నాది మొత్తం 14 గుంటలు పోతుంది. మొదట సర్వే చేసిన అధికారుల తప్పిదం వల్లే మాకు నష్టపరిహారం రాలే. ప్రభుత్వ భూములు అని చెప్పడంతోనే నష్ట పోయాం. మళ్లీ సర్వే చేశారు. కానీ ఎంజాయ్మెంట్‌సర్వేలో లేకపావడంతో సమస్య అట్లనే ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి.

- ఉప్ప కుమార్, పోతారం, రైతు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్
- ఎన్టీపీసీలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్

జ్యోతినగర్, ఏప్రిల్ 8: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. ఎన్టీపీసీ ఈడీసీ మిలీనియం హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల డీసీపీలు, జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్‌బాబు, రీసోర్స్ అధికారి వరప్రసాద్, జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదుతో నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేందుకు అవసరమైన సాక్ష్యాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. యువత పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల సబ్సిడీపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. రామగుండం, బెల్లంపల్లిలో ఉన్న ఇండస్ట్రీయల్ పార్కులో ఎస్సీ ఔత్సాహిక వేత్తలకు భూ కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలన్నారు. గ్యారెంటీ లేకుండా రుణాలు అందించాలని కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలను బ్యాంకులు పాటించాలన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన, స్టాండప్ ఇండియా, ముద్ర రుణాలను వ్యాపార వేత్తలకు అందించాలన్నారు. భూ వివాదాలపై సర్వే చేపట్టాలని, దళితుల భూమిని ఆక్రమించాలని చూసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో శాఖల వారీగా బ్యాక్‌లాగ్ పోస్టులు, కారుణ్య నియామకాలు, ప్రమోషన్ల పెండింగ్ వివరాలను అందించాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్టీపీసీ, సింగరేణి, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టు కింద జరిగే భూ సేకరణలో దళితులకు న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరుగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదు కేసుల్లో బాధితులకు చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన, విద్య కల్పించామని, కులాంతర వివాహాలకు ఆర్థిక సాయం, విదేశీ విద్య పథకం అర్హులకు ఆర్థిక చెల్లింపులను కలెక్టర్ కోయ శ్రీహర్ష వివరించారు. గతంలో నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి ఈడీ ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ తీసుకున్న చర్యలను వివరించారు. ఇక్కడ జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారులు బీ గంగయ్య, సురేశ్, పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు ఏ భాస్కర్, ఏసీపీలు, జిల్లా అధికారులు ఉన్నారు.

బ్రాస్ బ్యాండ్ కార్మికులకు అండగా ప్రభుత్వం

ర్యాలీ తీస్తున్న బ్రాస్ బ్యాండ్ కార్మికులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 8 : రాష్ట్రంలో బ్రాస్ బ్యాండ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందనీ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. సుల్తానాబాద్‌లోని స్థానిక సాయిరాం గార్డెన్‌లో బురుగు రాములు జ్ఞాపకార్థం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాస్ బ్యాండ్ అసోసియేషన్ రెండవ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగ బ్యాండ్ పరికరాలను సబ్సిడీపై అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న తరాలకు బ్రాస్ బ్యాండ్ కళ అంతరించిపోకుండా వారికి ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ముందుగా పట్టణంలో బ్రాస్‌బ్యాండ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఏయంసీ వైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎయంసీ చైర్మన్ సాయిరి మహేందర్, బ్రాస్‌బ్యాండ్ గౌరవ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, నాయకులు కల్లెపల్లి జానీ, సూరశ్యాం, మహ్మద్ రఫీక్, బ్రాస్ బ్యాండ్ మండల, జిల్లా నాయకులు రాములు, రాజయ్య, గోపాల్, సాహెబ్‌హూస్సేన్, విజయ్ కుమార్, మల్లయ్య, లింగయ్య, బురుగు శ్రీకాంత్, జహాంగీర్, షాబుద్దీన్, కాజామీయా, తిరుపతిలతో పాటు తదితరులున్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

రామగిరి, ఏప్రిల్ 8:రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో సహాయ ఆచార్యుల పో స్టుల నియామకానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో 21ని నిరసిస్తూ మంగళవారం మంథని జేఎన్‌టీయూ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించి తమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవో నం.21ని రద్దు చేయాలనీ,ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం విధులు బహిష్కరించి ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్తలు మహేందర్, కుమార్, విద్యాసాగర్, వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెంది న సదానందం, శ్రీధర్, తిరుపతి, శ్రీకాంత్, రాకేష్‌తోపాటు 38 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

జీడీకే 11ఇంక్లైన్ గని తనిఖీ

గోదావరిఖని, ఏప్రిల్ 8: ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే 11ఇంక్లైన్ గనిని డీఎంఎస్ మైనింగ్ ఎన్ బానోత్ వెంకన్న తనిఖీ చేశారు. గని ఏజెంట్ కార్యాలయం, వివిధ సీమ్‌ల ప్యానెల్‌లను పరిశీలించిన ఆయన ఉత్పత్తి, ఉత్పాదకతపై గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యలను ఆరా తీశారు. అనంతరం గనిలోని సీమ్ సీఎం2 సెక్షన్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. గని ఏజెంట్ మల్లేశ్, డిప్యూటీ ఎస్ఎస్ఓ వై హనుమండ్ల, పిట్ ఇంజినీర్ రాకేశ్, వర్క్‌మేన్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

విధులు బహిష్కరించిన ఖని న్యాయవాదులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 8: హైదరాబాద్‌లో క్రిమినల్ కోర్టు న్యాయవాది ముజాబ్ అలీపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవా దు లు విధులను బహిష్కరించారు. ఈ మేరకు హడక్ కమిటీ సభ్యులు రాజయ్య, గంట నారాయణ, పింగళి విశ్వేశ్వరరావు పిలుపు మేరకు న్యాయవాదులు కోర్టు కాంప్లెక్స్ పరి ధిలోని న్యాయ స్థానాల్లో విధుల బహిష్కరణ తో కార్యకలాపాలు నిలిచిపోయాయి.

ఉపాధి హామీ కూలీలపై తేనెటీగల దాడి

మంథని రూరల్, ఏప్రిల్ 8: గాజులపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో కాలువ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలపై మంగళవారం తేనె టీగలు దాడి చేశాయి. ఈ ప్రమాదంలో పేరం దుర్గయ్య, గంగుల స్వామి, తోగరి మల్లయ్య, వేల్పుల రాయలింగు, పేరం లక్ష్మి, నలోటి లక్ష్మి, తోగరి గౌరమ్మ, వెల్పుల లక్ష్మి, వేల్పుల బాను, గోస్కి ఎల్లమ్మలకు గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. బాధితులను ప్రజా సంఘాల నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్‌లతో పాటు తదితరులు పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

చలివేంద్రం

జ్యోతినగర్, ఏప్రిల్ 8: ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లో భగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ చలివేంద్రాన్ని ప్రారంభించి రహదారిలోని ప్రయాణికులకు చల్లటి తాగునీటిని అందించారు. ఇక్కడ స్థానికులు వొల్లాల సురేశ్, బీ సతీశ్, మామిడాల చంద్రయ్య, కిషన్‌రావు, ఆడెపు ప్రణదములు, సుమలత, శ్రీలత, క్యాణి, కవిత, మౌనిక ఉన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఏడాది జైలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 8: గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన ఓ దళిత మహిళను కులం పేరుతో దూషించి, శరీరకంగా వాడుకోవాలనే ఉద్దేశంతో ఇబ్బంది పెట్టిన స్థానిక రాజీవ్‌కాలనీకి చెందిన ఆవుల మల్లయ్య అనే వ్యక్తికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం కరీంనగర్ ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జీ నీరాజ విచారణ జరిపి మల్లయ్యకు ఏడాది పాటు జైలుశిక్ష, రూ.3వేల జరిమానా విధించారు. ఇట్టీ కేసులో సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ మహేందర్, ఏఎస్ఐ తిరుపతిరావులను రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్‌లు అభినందించారు.

ఎన్ఆర్ఐ ఔదార్యం

జూలపల్లి, ఏప్రిల్ 8 : జూలపల్లికి చెందిన మలెత్తుల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో కెనడాలో ఉన్న కొలుముల దామోదర్‌కు మిత్రులు ఫోన్ ద్వారా రాజు ఆరోగ్య పరిస్థితి వివరించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ. 10 వేలు పంపించగా రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నాయకులు వేల్పుల నాగరాజు, కొమ్మ రాజేశం, కొమ్మ ఐలయ్య, మారం వెంకటరమణ, పెద్దోల్ల ఐలయ్య, మల్లెత్తుల మల్లేశం పాల్గొన్నారు.

సాత్విక సిరివెన్నెల సాయివర్షిత

ఇస్రో యువికాకు జిల్లా విద్యార్థులు ఎంపిక

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 8 : భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువ శాస్త్రవేత్త కార్యక్రమానికి జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు డీఈవో డీ మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మండల రాగినేడు జడ్పీహెచ్ఎస్ భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు కే జగదీశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో పొలవేణి సాత్విక, పడాల సిరివెన్నెల, పాలకుర్తి మండలం కన్నాల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు బీ రవినందన్ రావు మార్గదర్శనంలో తోడేటి సాయి వర్షిత ఎంపికయ్యారని వివరించారు. ఈ ముగ